Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 140 | హైదరాబాద్ | ఆదివారం 12 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## డీజీపీగా సి.వి. ఆనంద్

### అధికారిక ఉత్తర్వులు త్వరలో..

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

తెలంగాణ రాష్ట్రానికి కొత్త పూర్తిస్థాయి పోలీస్ మహానిర్దేశకుడు (డీజీపీ) నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ప్రస్తుతం ఇన్‌చార్జ్ డీజీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, తదుపరి డీజీపీగా 1991 బ్యాచ్ భారత పోలీసు సేవ (ఐపీఎస్) అధికారి సి.వి. ఆనంద్ బాధ్యతలు చేపట్టే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రజా సేవా కమిషన్ (యూపీఎస్సీ) సిఫార్సు చేసిన ముగ్గురు సీనియర్ అధికారుల జాబితాలో సి.వి. ఆనంద్, వినాయక ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి. వీరిలో సీనియారిటీ, రాష్ట్రంలో ఉన్న విశాల అనుభవం, పరిపాలనా సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని సి.వి. ఆనంద్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యమంత్రి

- మిగతా 2వ పేజీలో

## పునర్విభజనపై.. రేవంత్

# కొత్త ప్రతిపాదన

### జీడీపీ ఆధారంగా చేయాలి



ఇప్పటి వరకు జనాభా ఆధారంగా..

ఇలా చేస్తే దక్షిణాదికి అన్యాయం

చర్చనీయాంశంగా మారిన ప్రతిపాదన

కాంగ్రెస్ వ్యూహంలో భాగమేనా?

**రేవంత్‌రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చేసిన వ్యాఖ్యలు దేశం మొత్తం ఆయన వైపు చూసేలా చేసుకున్నారు. ఆయన మొదటి నుంచి నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన జనాభా ప్రాతిపదికన కాకుండా, జీడీపీ ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. దక్షిణాదికి అన్యాయం జరగదని పీఎం మోదీ చెబుతున్నా.. దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే సీఎం రేవంత్‌రెడ్డి నొక్కి వక్కాణిస్తున్నారు.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రేవంత్‌రెడ్డి స్ట్రాటజీ మారుతోంది. ఆయన అధికారంలోకి వచ్చిన తొలినాళ్ల నుంచి రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తుండగా, తాజాగా జాతీయ రాజకీయాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే కేరళం ఎన్నికల ప్రచారంలో జాతీయ మీడియాను తనవైపు తిపుకున్న రేవంత్‌రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చేసిన వ్యాఖ్యలు దేశం మొత్తం ఆయన వైపు చూసేలా చేసుకున్నారు. ఆయన మొదటి నుంచి నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన జనాభా ప్రాతిపదికన కాకుండా, జీడీపీ ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ విషయం ప్రస్తుతం ఉత్తర, దక్షిణ భారతావని మధ్య ఒక పెద్ద రాజకీయ చర్చకు కారణం అవుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో సీట్లను కోల్పోయే ప్రమాదం ఉందనే ఆందోళన అందరిలోనూ ఉంది. దక్షిణాదికి అన్యాయం జరగదని పీఎం మోదీ చెబుతున్నా.. దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే సీఎం రేవంత్‌రెడ్డి నొక్కి వక్కాణిస్తున్నారు. ఇదే క్రమంలో ఆయన తెరపైకి తీసుకువచ్చిన కొత్త ప్రదిపాదన చర్చనీయాశంగా మారింది. ఆయన జనాభా ఆధారంగా కాకుండా జీడీపీ ఆధారంగా నియోజవర్గాల పునర్విభజన చేపటాట్లని డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా నియోజకవర్గాల పునర్విభజన అనేది భారత రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన పునర్విభజన

- మిగతా 2వ పేజీలో



## బెంగాల్‌లో 'పౌరస్మృతి' అమలు చేస్తాం

రాష్ట్రంలో బెంగాలీలను మైనారిటీలుగా మారనీయం

చొరబాటుదార్లు దేశాన్ని వీడాల్సిందే

సీఏఏ అమలు వేగవంతం: మోదీ

జంగీపూర్/కట్వా, ఏప్రిల్ 11: పశ్చిమబెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రాగానే ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అమలు చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బెంగాలీలను రాష్ట్రంలో మైనారిటీలుగా మారనీయబోమని చెప్పారు. శనివారం పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదా బాద్ జిల్లా జంగీపూర్, పూర్బ బర్ధమాన్ జిల్లా కట్వా పట్టణాల్లో మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పశ్చిమబెంగాల్ అస్తిత్వం,

- మిగతా 2వ పేజీలో



## ఆర్టెమిస్–2 వెనుక అమిత్' మేధస్సు

కీలక పాత్ర పోషించిన భారత సంతతి శాస్త్రవేత్త

వ్యోమగాములను చంద్రుడి వైపు తీసుకెళ్లిన మహత్తర ప్రయోగం ఆర్టెమిస్–2 మిషన్ విజయవంతం కావడం వెనుక ఒక భారత సంతతి శాస్త్రవేత్త మేధస్సు కీలక పాత్ర పోషించింది. నాసాలో అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న అమిత్ క్షత్రియ ఈ మిషన్‌కు ప్రధాన సూత్రధారిగా నిలిచారు. అమెరికాలోని విస్కాన్సిన్‌లో జన్మించిన అమిత్ క్షత్రియ చిన్నప్పటి నుంచే అంతరిక్షంపై అపారమైన ఆసక్తి పెంచుకున్నారు. హ్యూస్టన్ నగర పరిసరాల్లో పెరిగిన ఆయన, అక్కడి జాన్సన్ స్పేస్ సెంటర్‌లో జరిగే రాకెట్ ప్రయోగాలను చూసి

- మిగతా 2వ పేజీలో



## ప్రజా ప్రభుత్వంలో ఫులే ఆశయాల ఆచరణ

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

దిల్లీ: ప్రముఖ సంఘసంస్కర్త, బడుగువర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు ఫుల్ట కలలుగన్న సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన ఆశయాలను తమ ప్రజా ప్రభుత్వం ఆచరణలో పెడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఫులే ద్విశత జయంతి సందర్భంగా రేవంత్‌రెడ్డి దిల్లీలోని సీఎం అధికార నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, కాంగ్రెస్ నాయకుడు రోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఇక్కడి తెలంగాణభవన్‌లోనూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జ్యోతిరావు ఫులే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించింది. రెసిడెంట్ కమిషనర్ శశాంక్‌గోయల్, ఇతర అధికారులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లు శనివారం మహాత్మా జ్యోతిరావు ఫులే జయంతి సందర్భంగా ఒక ప్రకటనలో ఆయనకు నివాళు లర్పించారు. గాంధీభవన్‌లో పీసీసీ బీసీ సెల్ ఛైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కన్వీనర్లు డా.కేతూరి వెంకటేశ్, జూలూరు ధనలక్ష్మీ, తదితరులు జ్యోతిరావు ఫులే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గాంధీభవన్‌లో ఫులేకు నివాళులర్పిస్తున్న ధనలక్ష్మీ, డా.కేతూరి వెంకటేశ్, వీర్లపల్లి శంకర్

- మిగతా 2వ పేజీలో

## వాట్సాప్ లో రిజిస్ట్రేషన్ సేవలు

### త్వరలో అందుబాటులోకి

(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

డిజిటల్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన ముందడుగు వేసింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్, స్టాంపుల విభాగానికి సంబంధించిన కీలక సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వాటిని నేరుగా వాట్సాప్ ద్వారా అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఈ సేవలను విస్తరించినట్లు మీసేవ కమిషనర్ టి. రవికిరణ్ ప్రకటించారు. ఈ నూతన విధానంతో భూమి పత్రాలు, సర్టిఫైడ్ కాపీల వంటి పనుల కోసం ఇకపై రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ మొబైల్ ఫోన్ నుంచే పనులు పూర్తి చేసుకోవచ్చు.



**పౌర సేవలు మరింత సులభం**

గతేడాది నవంబర్ 18న ప్రారంభించిన 'మీసేవ వాట్సాప్ చాట్‌బాట్' సేవలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్న నేపథ్యంలో ఈ సేవలను మరింత విస్తరించారు. పౌరులు తమ ఫోన్‌లో 8096958096 నంబర్‌ను సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో 'హాయ్' అని సందేశం పంపడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఈ చాట్‌బాట్ ద్వారా రిజిస్ట్రేషన్ పత్రం సర్టిఫైడ్ కాపీ, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ), స్టాంపుల కొనుగోలు, ఫ్రాంకింగ్, డెఫిసిట్ చెల్లింపులు, సొసైటీలు, ఫర్మ్‌ల రిజిస్ట్రేషన్, అపరాధ రుసుము చెల్లింపు, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు వంటి అనేక సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సేవలను వినియోగించుకోవడం చాలా సులభం. వాట్సాప్‌లో కావాల్సిన సేవను ఎంచుకుని, అవసరమైన వివరాలను ఫామ్‌లో నింపిన తర్వాత, ఆన్‌లైన్ ద్వారానే రుసుము చెల్లించవచ్చు. సర్టిఫైడ్ కాపీల కోసం

- మిగతా 2వ పేజీలో



## కోటా ముగిసిందని కొనుగోళ్లు ఆపేస్తారా?

### మార్క్‌ఫెడ్ అధికారులపై హరీశ్‌రావు ఆగ్రహం

పంట మార్పిడి చేయాలని పదేపదే చెబుతున్న ప్రభుత్వం.. అలా పండించిన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయటంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, రైతుబంధు ఇవ్వడంలేదని, పంట ఉత్పత్తులను

- మిగతా 2వ పేజీలో



## రేవంత్‌ది విధ్వంస పాలన

### ఎన్నికలు ఎప్పుడొచ్చినా భారాసదే అధికారం: కేటీఆర్

ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, న్యూస్‌టుడే: ఎన్నికలు ఎప్పుడొచ్చినా భారాస అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా.. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ భారాస విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంతోపాటు సర్పంచులు, పురపాలిక ఛైర్మన్లు, కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులు, ఉద్యోగులు, మహిళలతోపాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. రైతులకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వకుండా ఎగ్గొట్టారని, పైపెచ్చు రైతు రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెబుతున్నారని మండిపడ్డారు. భారాస హయాంలో ప్రపంచస్థాయి గ్రీన్ ఫార్మాసిటీ నిర్మించేందుకు 14 వేల ఎకరాలు సేకరించామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిలో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ఆక్షేపించారు. తాము

- మిగతా 2వ పేజీలో

# డీజీపీగా సి.వి. ఆనంద్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి ఇప్పటికే ఈ నియామకంపై సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ నెల 14వ తేదీ తర్వాత అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

# పునర్విభజనపై.. రేవంత్ కొత్త ప్రతిపాదన

(మొదటి పేజీ తరువాయి)

అనేది భారత రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికనజరుగుతుంది. అయితే, 2026 తర్వాత జరగబోయే డీలిమిటేషన్‌లో కేవలం జనాభాను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటే, అభివృద్ధి చెందిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు. అందుకే ఆయన జీడీపీ లేదా రాష్ట్రాల ఆర్థిక సహకారాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రతిపాదించారు. అంటే, దేశ ఆర్థిక వ్యవస్థకు ఏ రాష్ట్రం ఎంత ఎక్కువ ఆదాయాన్ని అందిస్తుందో, ఆ రాష్ట్రానికి అంత ఎక్కువ ప్రాధాన్యత లేదా ప్రాతినిధ్యం ఉండాలనేది ఈ ఆలోచన సారాంశం. ఇది వినడానికి దక్షిణాది రాష్ట్రాలకు అనుకూలంగా ఉన్నప్పటికీ, దీని అమలులో అనేక సాంకేతిక సమస్యలు ఉన్నాయి.

**దక్షిణాదిలో పట్టుపెంచుకునే యత్నం**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేయడం గమనిస్తే, ఇది కేవలం ఆయన వ్యక్తిగత అభిప్రాయం కాదని, కాంగ్రెస్ పార్టీ దక్షిణాది రాష్ట్రాల్లో తన పట్టును బలపరుచుకోవడానికి సిద్ధం చేసిన పొలిటికల్ నెరేటివ్ అని అర్థమవుతోంది. జనాభా ప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్‌ను అడ్డుకోవడానికి ఇదొక బలమైన అస్త్రం. అయితే, దీనిని అమలు చేయాలంటే రాజ్యాంగంలోని 81, 82 అధికరణాలను సవరించాల్సి ఉంటుంది. బీజేపీకి ఉత్తరాదిలో ఉన్న బలం దృష్ట్యా, వారు ఈ ప్రతిపాదనను అంగీకరించడం దాదాపు అసాధ్యం. డీలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాదని, ఇది దేశ భౌగోళిక రాజకీయాలను శాసించే అంశమని రేవంత్ రెడ్డి ప్రతిపాదన ద్వారా స్పష్టమైంది.

# వాట్సాప్ లో రిజిస్ట్రేషన్ సేవలు

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తు చేస్తే, అధికారులు ఆమోదించిన వెంటనే ఆ పత్రాలు నేరుగా వాట్సాప్‌కే పంపబడతాయి. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్‌ను మీసేవ కేంద్రాల ద్వారా పొందవచ్చు. స్టాంప్స్, పెనాల్టీ చెల్లించిన వారు సంబంధిత పత్రాలను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల పౌరుల సమయం ఆదా అవ్వడమే కాకుండా, దళారుల ప్రమేయం తగ్గి పారదర్శకత పెరుగుతుందని, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రద్దీ కూడా గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# రేవంత్‌ది విధ్వంస పాలన

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ భూములను తిరిగి రైతులకు ఇస్తామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు... ఆ భూములను రైతులకు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. భారాస పాలనలో రాష్ట్రంలో 16 లక్షల ఎకరాల భూమి నిషేధిత జాబితాలో ఉండగా... కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఉంచిందన్నారు. రేవంత్‌రెడ్డి.. మరో 50 ఏళ్ల వరకు కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా విధ్వంసకర పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీకి వంతపాడుతూ భారాస నాయకులను ఇబ్బందులు పెట్టే అధికారులను తాము అధికారంలో వచ్చాక వదలబోమన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ భారాస సర్పంచులు, పురపాలిక ఛైర్మన్లు, కౌన్సిలర్లను కేటీఆర్ సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సబితారెడ్డి, రంగారెడ్డి జిల్లా భారాస అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, నేతలు..క్యామ మల్లేష్, దండెం రాంరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, వి.లక్ష్మారెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో ఫులే ఆశయాల ఆచరణ

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు.. వర్ణ, కుల, లింగ వివక్షతను రూపుమాపి, అందరికీ సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు ఫులే అని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కొనియాడారు. ఫులే జయంతి సందర్భంగా శనివారం ఆయనొక ప్రకటనలో నివాళులర్పించారు. బీసీ వర్గాల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు ఫులే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కేటీఆర్, హరీశ్‌రావులు ఒక ప్రకటనలో మహాత్మా జ్యోతిరావు ఫులేకు నివాళులర్పించారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి, వద్దిరాజు రవిచంద్ర, వి.శ్రీనివాస్‌గౌడ్ ఫులే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ భవన్‌లో నివాళి అర్పించిన శ్రీనివాస్‌గౌడ్, మధుసూదనాచారి, భారాస నేతలు

**ఓబీసీల అభ్యున్నతి, మహిళా సాధికారతకు ఫులే కృషి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు ఫులే ఓబీసీల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు చేసిన కృషి చిరస్మరణీయమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో నిర్వహించిన ఫులే జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. "ఫులే ఆయన సతీమణి సావిత్రీబాయి దేశంలో మహిళా విద్యకు పునాదులు వేశారు. వారి స్ఫూర్తితోనే పార్లమెంటు, అసెంబ్లీల్లో మహిళలకు 33% రిజర్వేషన్ల కల్పనకు ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం. దేశంలో తొలిసారిగా ఓబీసీల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో కులగణనకు కేంద్రం నిర్ణయం తీసుకుంది" అని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు, మాజీ మంత్రి కృష్ణాయాదవ్, బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ కృష్ణమోహన్‌రావు పాల్గొన్నారు.

# 4వ రోజు కరెంట్ కార్మికుల నిరవధిక సమ్మె

**ఒకే సమస్య ఒకే సర్వీస్ రూల్ అమలు**

**ఆర్టిజన్ కార్మికులకు ఉద్యోగ భద్రత**

పటాన్చేరు, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)



విద్యుత్ ఆర్టిజన్, మీటర్ రీడర్లను, పీస్ రేట్ కార్మికులను, ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలని మూడవరోజు నిరవధిక సమ్మెలో భాగంగా పటాన్చెరు డివిజన్ కార్యాలయం ఎదుట వంటావార్పు మరియు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపడం జరిగింది. అనంతరం రాష్ట్ర డివిజన్ జేఏసీ నాయకులు భూపాల్ రెడ్డి ,పర్వయ్య ,రఘు మాట్లాడుతూ ఒకే సమత్సలో రెండు రూల్స్ అమలు చేయడం కరెక్ట్ కాదని, చేస్తున్న పని ఒకటే అయినప్పుడు రెండు రూల్స్ అమలు చేయడాన్ని తప్పు పట్టారు ఒకే సంస్థలో ఒకే పని చేస్తున్నప్పుడు రెండు రూల్స్ అమలు చేసి బ్రిటిష్ కాలం నాటి రూల్స్ ను అమలు చేసి కార్మికుల జీవితాలతో శ్రమ దోపిడీకి గురిచేస్తున్న యాజమాన్యం ప్రభుత్వం దిగి వచ్చేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు అప్పటి కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆర్టిజన్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు పాదయాత్రలో హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తమ హక్కులను నెరవేర్చేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు ఈరోజు ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క మాట మార్చడం బాగోలేదని విద్యుత్ కార్మికులను పట్టించుకోవడంలేదని తెలిపారు విద్యుత్ సమస్యలు ఏదైనా తలెత్తే మాత్రం యాజమాన్యం ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా జేఏసీ నాయకులు పలు యూనియన్ల సంఘాల అధ్యక్షులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి, ప్రణయ్, ఆదర్శ్ రెడ్డి, రమేష్ గౌడ్ బాలరాజ్,కార్మికులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే..

**మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్.**

మెదక్, ఏప్రిల్ 11 (ప్రజా తీర్పు ):

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ కొనియాడారు. శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జ్యోతిబా పూలే చూపిన మార్గంలో నడుస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమాన న్యాయం అందాలంటే సామాజిక న్యాయం ద్వారానే సాధ్యమని నమ్మి, ఆ దిశగా పోరాడిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి. కృష్ణారెడ్డి, న్యాయవాది జీవన్ రావు,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు,కోకన్వీనర్‌లు కిష్టా గౌడ్,లింగారెడ్డి, గట్టేష్, ఇస్మాయిల్, సునీల్,సంతోష్,సాయి కుమార్, బాలరాజు,నరేందర్,శంకర్, ఎంబిపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యను కాపురానికి పంపటం లేదని అత్తను షాక్‌తో చంపడానికి ప్రయత్నించిన అల్లుడు

**నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు**

**తృటిలో తప్పించుకున్న అత్త**

(కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 11



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన గాగి రెడ్డి మల్లారెడ్డి భార్యను కాపురానికి పంపడం లేదనే కక్షతో అత్తను కరెంట్ షాక్‌తో చంపాలని చూసిన అల్లుడి ఉదంతం వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామంలో వెలుగు చూసింది. వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ కథనం మేరకు జగదేవ్ పేట గ్రామానికి చెందిన గాగిరెడ్డి మల్లారెడ్డి 48 కి అదే గ్రామానికి చెందిన పద్మ అనే మహిళతో( 25 )ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే గత కొంతకాలంగా మల్లారెడ్డి తన భార్యను వేధిస్తుండడం ,భర్త హింసను భరించలేక పద్మ తన పిల్లలతో కలిసి తల్లి వద్ద ఉంటుంది. అక్కడికి వెళ్ళినా వేధింపులు ఆగక పోవడం తో పద్మ రెండు నెలల క్రితం గొల్లపెల్లిలోని తన మేనమామ ఇంటికి వెళ్లింది. ఈ ఘటన తో తన అత్త రాజవ్వ వల్లే భార్య తన వద్దకు రావడం లేదని భావించిన మల్లారెడ్డి, ఆమెను వదిలించుకుంటే భార్య తిరిగి వస్తుందని పథకం వేశాడు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీ రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో రాజవ్వ ఇంటి తలుపుల ముందు రెండు ఇనుప రాడ్లను అమర్చి వాటికి కరెంట్ వైర్లు తగిలించాడు. తెల్లవారుజామున తలుపులు తీయగానే కాలు తగిలి షాక్‌తో చనిపోయేలా ఏర్పాటు చేయడం తో బాధితురాలి తెల్లవారు జామున గమనించడంతో స్థానికుల సహాయం తో తన అల్లుడి పై పోలీసుల ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి రిమాండ్ కుంతరలించినట్లు ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

(వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 11



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ 13వ వార్డుకు చెందిన బండి ప్రవళిక గంగారం నగర్ కు చెందిన కడారి రజిత, లకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్, వైస్ చైర్మన్ రాగం శెట్టి సతీష్, మరియు వివిధ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారూ

# బెంగాల్‌లో 'పౌరస్మృతి' అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

భవితవ్యా లను కాపాడుకునే యుద్ధంగా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను ఆయన అభివర్ణించారు. బెంగాల్‌లో బుజ్జగింపు రాజకీయాలకు శాశ్వతంగా ముగింపు పలికేందుకు యూసీసీని అమలు చేయాలని నిర్ణయించా మన్నారు. మార్పునకు బెంగాల్ సిద్ధమైందన్నారు. 'బెంగాల్ ప్రజలు మార్పు కోసం సంకల్పించినప్పుడు, దాన్ని సవాలు చేసేవారెవరైనా మట్టి కరవాల్సిందేనని చరిత్ర చెబుతోంది. బ్రిటిష్ పాలకుల నుంచి కాంగ్రెస్, లెఫ్ట్ వరకు అదే జరిగింది. ఇప్పుడు టీఎంసీ వంతు వచ్చింది' అని మోదీ అన్నారు. శ్రీరామనవమి ఊరేగింపుల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చెలరేగిన హింసను మోదీ ప్రస్తావిస్తూ... హింసకు కారణమైనవారిని టీఎంసీ కాపాడుతోందని ఆరోపిం చారు. ఎన్నికల్లో ఓడిపోతామని టీఎంసీకి అర్థమైందని, అందుకే ఏఐ వీడియోలను సర్క్యులేట్ చేస్తోందని విమర్శించారు. లెఫ్ట్‌ఫ్రంట్ పాలనలో చూసిన బెదిరింపు, వసూళ్ల రాజకీయాలనే టీఎంసీ కూడా కొనసాగిస్తోం దన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అవినీతిపరులను జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో అత్యాచారం, హత్య కేసును ప్రస్తావిస్తూ.. టీఎంసీ ప్రభుత్వం ఎలా నిందితుడికి అండగా నిలిచిందో ప్రజలు మర్చిపోలేదన్నారు.

**శరణార్థులకు పౌరసత్వం కల్పిస్తాం..**

బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే.. మటువా, నామసుద్ర, తదితర కులాలకు చెందిన శరణార్థులకు పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) కింద పౌరసత్వం కల్పించే చర్యలు వేగవంతం చేస్తామని మోదీ హామీ ఇచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ వల్ల గంపగుత్తగా తమ ఓట్లు గల్లంతయ్యాయని మటువా, నామసుద్ర కులస్థులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో మోదీ ఈ హామీ ఇచ్చారు. శరణార్థుల భవితవ్యాన్ని కాంగ్రెస్, టీఎంసీలు కాపాడలేవని.. రాజ్యాంగం, సీఏఏ మాత్రమే కాపాడగలవని మోదీ తేల్చిచెప్పారు. 'మటువా, నామసుద్ర కులస్థులు టీఎంసీ నేతల దయతో ఇక్కడ శరణార్థులుగా బతకడం లేదు. వారికి రాజ్యాంగం రక్షణ కల్పిస్తోంది' అన్నారు. అయితే, చొరబాటుదారులు మాత్రం పెట్టెబేడ సర్దుకొన్ని వెళ్లిపోవాల్సిందేనని తేల్చిచెప్పారు. చొరబాటుదారులు దేశాన్ని వీడాల్సిన సమయం ఆసన్నమైందని, 'సబ్‌కా సాత్, సబ్‌కా విక్షసతోపాటు సబ్‌కా హిసాబ్ కూడా తేలుస్తాం' అని అన్నారు.

# ఆర్టెమిస్-2 వెనుక అమిత్' మేధస్సు

(మొదటి పేజీ తరువాయి)

ప్రేరణ పొందారు.



**పలు విభాగాల్లో కీలక బాధ్యతలు**

కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి గణితశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని అమిత్ పూర్తి చేశారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో మాస్టర్స్ చేశారు. 2003లో నాసా కాంట్రాక్టు సంస్థ యునైటెడ్ స్పేస్ అలయన్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కెరీర్ ప్రారంభించారు. క్రమంగా ఎదుగుతూ రోబోటిక్స్, స్పేస్‌క్రాఫ్ట్ ఆపరేషన్స్ వంటి విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర (ఐఎస్ఎస్) నిర్మాణంలో రోబోటిక్ అసెంబ్లీ విభాగంలో ఆయన చేసిన సేవలు విశేషంగా నిలిచాయి. 2014 నుంచి 2017 వరకు స్పేస్ స్టేషన్ ఫ్లైట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అమిత్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బృందాలను సమన్వయం చేస్తూ అంతరిక్ష ప్రయోగాలను విజయవంతంగా నడిపించారు. తరువాత ఐఎస్ఎస్‌కు సంబంధించిన వాహన విభాగంలో డిప్యూటీ, యాక్టింగ్ మేనేజర్‌గా పనిచేశారు. 2021లో నాసా ప్రధాన కార్యాలయానికి బదిలీ అయిన అమిత్, ఎక్స్‌ప్లోరేషన్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ మిషన్ డైరెక్టరేట్‌లో కీలక పాత్ర పోషించారు. మానవులను చంద్రుడికి తీసుకెళ్లే వ్యోమనౌక అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. ప్రస్తుతం నాసా అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా ఆయన సంస్థలో అత్యున్నత సివిల్ సర్వెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాసా అధిపతి (అడ్మినిస్ట్రేటర్)కి సీనియర్ సలహాదారుగా కూడా పనిచేస్తున్నారు.

**మిషన్‌లో అమిత్ వ్యూహాలు కీలకం**

నాసాలోని 10 ప్రధాన కేంద్రాల డైరెక్టర్లను సమన్వయం చేయడం, సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడం అమిత్ బాధ్యతల్లో భాగం. ముఖ్యంగా 'మూన్ టు మార్స్' ప్రోగ్రామ్‌కు నాయకత్వం వహిస్తూ చంద్రుడిపై ఆవాసం ఏర్పాటుతో పాటు, భవిష్యత్తులో అంగారక గ్రహానికి మానవ యాత్రలకు మార్గం సుగమం చేస్తున్నారు. అమిత్ క్షత్రియ ప్రతిభకు గుర్తింపుగా నాసా అనేక పురస్కారాలు ప్రదానం చేసింది. స్పేస్ స్టేషన్ 50వ యాత్రలో ఆయన చూపిన నాయకత్వ పటిమకు 'అవుట్‌స్టాండింగ్ లీడర్‌షిప్ మెడల్' లభించింది. వ్యోమగాములు అత్యంత గౌరవంగా భావించే 'సిల్వర్ స్నూపీ' అవార్డునూ ఆయన అందుకున్నారు.

# కోటా ముగిసిందని కొనుగోళ్లు ఆపేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)



కూడా సకాలంలో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. సిద్దిపేటలోని పత్తి మార్కెట్ యార్డును శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పొద్దు తిరుగుడు సాగుచేసిన రైతులు ..'మూడు రోజుల నుంచి పంట కొనుగోలు చేయటం లేదని, మొక్కజొన్నలు తెస్తే గన్నీబ్యాగులు ఇవ్వడం లేదని' హరీశ్‌రావు దృష్టికి తీసుకురాగా..ఆయన మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తంచేశారు. కోటా ముగిసిందంటూ పొద్దుతిరుగుడు కొనుగోళ్లు ఆపేయడమేంటని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు ప్రక్రియ ఆరంభించాలని, మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన రైతులకు మూడు పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ అంటూ హామీ ఇచ్చిన సర్కారు నెరవేర్చలేదు. బీసీ సబ్‌ప్లాన్ కింద సంవత్సరానికి రూ.20 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తానని చెప్పి విస్మరించారు. విదేశాల్లో చదువుకుంటున్న బీసీ విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంటు కూడా ఇవ్వడం లేదు' అని ఆరోపించారు.



# దేవపూర్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కార్డన్ చర్చ్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 11**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్, ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, గార్ల అదేశానుసరం శనివారం ఉదయం 6 గం,ల నుండి 8గం, వరకు కాసిపేట్ మండలంలోని లంబడి తండా డి గ్రామం నందు దేవాపూర్, కాసిపేట్ రామకృష్ణాపూర్,ఎస్ఐ లు, సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగినది. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు ఈ ప్రాంతంలో ఉంటున్నారా లేదా, అపరచిత వ్యక్తులకు ఇక్కడ ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో విచారిస్తూ ప్రతి ఒక్కరి ఆధార్ కార్డ్ మరియు గుర్తింపు కార్డ్ పరిశీలించడం జరిగినది. అదేవిధంగా ఈ ప్రాంతంలో నివసించే వారి ద్విచక్ర వాహనాలు ఆర్ సి, ఇన్సూరెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ లు చెక్ చేయడం జరిగినది. అదేవిధంగా సరియగు ధ్రువపత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని 43 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని అక్కడికక్కడే ఫైన్ వేసి సరిచేయించడం జరిగినది మరియు 2నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాలను సీజ్ చేయడమైనది. మరియు 180 లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం చేయనైనది. ఇట్టి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను ఉద్దేశించి దేవాపూర్ ఎస్సై గంగారాం, స్థానిక ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కోత్త చట్టాల పై అవగాహన, మరియు మూఢ నమ్మకాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. అదేవిధంగా ఎవరైనా వాహనదారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని ట్రాఫిక్ నిబంధన లను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాసిపేట, రామకృష్ణాపూర్, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# తెలంగాణ సాహిత్య శిఖరం

## డాక్టర్ మలయశ్రీ మృతి తీరని లోటు..

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 11**



శతాధిక గ్రంథకర్త, నటులు వేమన నాటక దర్శకులు, ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ మలయశ్రీ మృతి తెలంగాణ సాహిత్య రంగానికి తీరని లోటు అని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు. తెలంగాణ ఉద్యమం లో పాల్గొని రచనలు చేశారు.కరీంనగర్ వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం పై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. తెలుగు సంస్కృతం హిందీ ఇంగ్లీష్ భాషలు వీరికి తెలుసు. ఈ భాషలలో రచనలు చేశారు. పద్యం, గద్యం పాట కథ నవల నాటకం అన్ని తెలుగు సాహితీ ప్రక్రియల లో రచనలు చేశారు. మలయశ్రీ మృతి పట్ల కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం సభ్యులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, గుండేటి బేబి రాణి, బుర్ర శ్యామల, రుద్రాంగి కమల, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గాంగధర్, డాక్టర్ శ్యామ్ సుందర్, సింగం పద్మ, సవిత కంకటి , ముత్యం భాగ్యలక్ష్మి తదితరులు సంతాపం ప్రకటించారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 11 :**

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద దేశ తొలి సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను అందించేందుకు ఆయన చేసిన ఉద్యమాలు సమాజంలో మార్పుకు దారితీశాయని, మహిళల విద్య కోసం ఆయన ప్రారంభించిన పాఠశాలలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని నాయకులు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన సమానత్వ మార్గంలో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నీరేటి శ్రీనివాస్, మైలారం రాము, సంటి ఏసుదాసు, మెట్ట దేవానంద్, ఆవునూరు ప్రభాకర్, ఎలుగందుల బిక్షపతి, గసికంటి ప్రభాకర్, ఎరెల్లి నారాయణ, గుండ థామస్, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, జింక శ్రీధర్, శేఖర్ సేనాపతి, గుండేటి రాజు, గుడిసె అరుణ్ కుమార్, చంద్రగిరి ప్రశాంత్, దోమకొండ మహేందర్, జింక రవి మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు షెడ్యూల్ విడుదల

**రామడుగు, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో 6వ మరియు 7వ తరగతుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల షెడ్యూల్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ శనివారం విడుదల చేశారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 19, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. అలాగే 7వ తరగతి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్నట్టు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సంబంధిత హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ "వశ్రీఖఅస్త్రుఖఋఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

- డి-అడిక్షన్ సెంటర్ సందర్శించిన ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 11.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు, వ్యసనానికి గురైన వ్యక్తులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి హెల్త్ మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ సమస్య ఒక పెద్ద సవాలుగా మారిందని, దీన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా "ఈగల్ టీం"ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందం ద్వారా డ్రగ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ చర్యలు మరింత బలోపేతం చేయబడుతున్నాయని వివరించారు.మత్తు పదార్థాల వినియోగం వలన ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలన అనేది కేవలం లా అండ్ ఆర్డర్ సమస్య మాత్రమే కాకుండా ఇది ఒక సామాజిక సమస్య, ప్రజా ఆరోగ్య సమస్య కూడా అని స్పష్టం చేశారు. కావున దీన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా యువత ఈ వ్యసనాలకు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్ని పూర్తిగా దెబ్బతీసే ప్రమాదకరమైన అలవాటు అని పేర్కొంటూ, డి-అడిక్షన్ సెంటర్ అనేది వ్యసనానికి గురైన వారికి ఒక రెండవ అవకాశమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో మత్తు పదార్థాల సరఫరా, రవాణా, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువత దేశానికి అతి పెద్ద సంపద అని, యువత సన్మార్గంలో నడవడం చాలా అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుచుకుంటూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు ప్రత్యేక వార్డులను డి-అడిక్షన్ సెంటర్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో ఎంత సీరియస్ కేసులైనా సమర్థవంతంగా చికిత్స అందించే నిపుణ వైద్యులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. చికిత్సతో పాటు అవసరమైన మందులు, సేవలు ప్రభుత్వం తరఫున ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.యువత బాగుంటేనే దేశం బాగుంటుందని, అందువల్ల యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్పీ గారు మరియు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

- నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు
- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్, 11(ప్రజా తీర్పు )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) కింద పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై జిల్లా యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.శనివారం తెల్లవారుజామున సుమారు 1.45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు యత్నించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ( టి ఎస్ పి డి ఎస్ ) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు మరియు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్ )కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు . ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై సమాచారం అందించేందుకు ముందుకు రావాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.



# సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11(ప్రజా తీర్పు )**

సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడంలో జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ, ముందుగా తన భార్యకు విద్య అందించి, మహిళల సాధికారతకు పునాది వేసిన మహనీయుడు పూలే అని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, వారికి సామాజిక న్యాయం అందించేందుకు కొత్త దారులు చూపిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు.జాతి, వర్ణ వివక్షలను వ్యతిరేకిస్తూ సమాన హక్కుల సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో పనిచేసిన పూలే ఆలోచనలు ఈనాటికీ ఎంతో ప్రాసంగికమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి దినేష్ ఎ.డి. మైన్స్, ఉపేందర్ ఇ.డి ఎస్.సి. కార్పోరేషన్, జి. శ్రీనివాస్ జిల్లా ఆడిట్ అధికారి డ సుదీర్ కుమార్ పంచాయితీరాజ్ శాఖ,జిల్లా అధికారులు, బి సి సంఘ నాయకులు కొదుమూరు సత్యనారణ బొర్రా జయమ్మ గుమలాపురం సత్యనారణ జి. కృష్ణ గారు, ఇంద్రాల మురళి, వారాధి సత్యనారాయణ , బండి రాజుగౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగూర్ నీరు విడుదల.. రైతులకు ఊరట..

**మెదక్, ఏప్రిల్ 11 ( ప్రజా తీర్పు):**

నేడు సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనపురం ఆయాకట్టకు సాగునీరు విడుదల కావడంతో ప్రాంత రైతులకు ఊరట లభించింది. పంటలు కీలక దశలో ఉండటంతో నీటి కోసం ఎదురుచూస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి సాగునీరు అందించాలని కోరారు. ఇదే సమస్యను అసెంబ్లీలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే సమస్యను పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, రైతులతో కలిసి హెచ్ఆర్సీని ఆశ్రయించారు. పంటల పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న హెచ్ఆర్సీ కమిషనర్ వెంటనే సాగునీరు విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల జరిగింది.ఈ సందర్భంగా రైతులు పద్మ దేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# కుల వ్యవస్థ నిర్మూలనకై పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**(ఎలుక భగవాన్, ప్రజా తీర్పు ఎండపల్లి) ఏప్రిల్ 11**



మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, స్వేచ్ఛ సమానత్వం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కై పూలే చేసిన సేవలు, పోరాటాలను చిరస్మరణీయమని తెలిపారు. మహిళలలు విద్యావంతులైతేనే సమాజాభివృద్ధి సాధ్యమని భావించి తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించిన మహనీయులు పూలే గారని, సావిత్రి బాయి పూలే ద్వారా సమాజంలోని మహిళలంతా విద్యనభ్యసించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, పలువురు మున్సిపల్ కౌన్సిలర్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199 జయంతి వేడుకలు..

**(కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్11**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ – జేఏసీ గొల్లపెల్లి పట్టణ అధ్యక్షులు శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించరు.ముఖ్య అతిథిగ గ్రామ సర్పంచ్ నల్ల నీరజా సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి, పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ – జేఏసీ నాయకులు మాట్లాడుతూ సమ సమాజాన్ని స్థాపించడానికి ప్రతి ఒక్కరూ పాల్పడాలని సమాజంలో ప్రతి వ్యక్తికి విద్య అవసరమని,అందుకు తన కుటుంబం నుండి సావిత్రిబాయి పూలేను మహిళల విద్య కోసం పంపించడం జరిగింది.. విద్య వల్లనే ప్రస్తుతం విప్లవాత్మక మార్పులు వచ్చాయని మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, మరియు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల జలంధర్, వార్డు సభ్యులు ఐతర వేణి మధు,సంగం కళ్యాణం,బీసీ, ఎస్సీ,



ఎస్టీ– జేఏసీ గొల్లపెల్లి మండల కమిటీ నాయకులు, ప్రధాన కార్యదర్శి బాలే అశోక్,పట్టణ అధ్యక్షులు శాతల్ల లక్మన్, ప్రధాన కార్యదర్శి గంగాధర మధుసూదన్, ఉప అధ్యక్షులు ఎనగందుల అశోక్, కళ్ళేపెల్లి తిరుపతి, చిలుముల జాను, చెవులమద్ది గంగాధర్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, జేరిపోతుల వంశీ, నల్ల విక్రమ్,తడగొండ పవన్, సిరికొండ తిరుపతి, రాకేష్, ఎనగందుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు యువత ముందుకు తీసుకెళ్లాలి

- స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్
- దేవ సహాయం పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్ , ఏప్రిల్ 11(ప్రజా తీర్పు )**



యువతను ఉద్దేశించి నావీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశాడన్నారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాదించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కరన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, అన్ని వర్గాల ప్రజలకు సమాన్యాయం కల్పిస్తూ భారతదేశ అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. అంబేద్కర్ జీవితం, బోధనల నుండి ప్రేరణ పొంది, ఆయన ఆశయాల దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.



# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం: జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్, 11(ప్రజా తీర్పు )**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, వారి సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు . గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపర్డెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (ప్రజా తీర్పు)**

ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉమ్మడి సూరారం డివిజన్ పరిధిలో పుప్పాల ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తా ఉషోదయ సర్కిల్ వద్ద మరియు సూరారం విలేజ్ రోడ్డు కల్వర్టు వద్ద ప్రజల కోసం చలివేంద్రలు ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలు దాహం తీర్చుకునే విధంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల జోన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీ కె.వెంకట్ రెడ్డి మరియు జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీ నరసింహ రావు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న ఉష్ణోగ్రతల మధ్య ప్రజలకు తాగునీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని, పుప్పాల ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తమ ఫౌండేషన్ తరఫున పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తూ ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , శ్రీకృష్ణ నగర్ వెల్ఫేర్ అధ్యక్షులు బషీరుద్దిన్ దళిత సంఘాల నాయకులు ప్రశాంత్ ముకుంద రావు తాటి రవికుమార్ డేవిడ్ సుమన్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్11**

సంఘ సంస్కర్త, విద్యావేత్త, రచయిత మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ధర్మారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దీ=పా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాచూరి శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు గుర్రం మోహన్ రెడ్డి కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ ధర్మారం పట్టణ శాఖ అధ్యక్షులు తుమ్మల రాంబాబు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు సామంతుల రాజమల్లయ్య పంజాల శ్రీనివాస్ గొడుగు మల్లయ్య సోషల్ మీడియా ఇంచార్జ్ దేవి నళిని కాంత్ సీనియర్ నాయకులు ఐతే వెంకటస్వామి ఆవుల శ్రీనివాస్ నాదెం శ్రీనివాస్ దేవి అజయ్ కుమార్, దేవి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.




# 4వ రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్‌ల సమ్మె

**రామగుండం, ఏప్రిల్ 11,,( ప్రజాతీర్పు):**

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. ఆర్టిజన్ కార్మికులను ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ ప్రకారం కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ వారు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే.సమ్మె శిబిరాన్ని పలువురు రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు సందర్శించి కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు. కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. సమ్మెకు మద్దతుగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మండే శ్రీనివాస్, 1104 రీజనల్ అధ్యక్షుడు మహ్మద్ సలీం, 1535 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ తఖీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ నాయకులు కొంకటి శ్రీనివాస్, వడ్డేపల్లి సురేష్, ఆవుల మహేష్, దుర్గం విశ్వనాథ్, మల్లారపు ప్రభాకర్, జి. కిరణ్, ఎస్. రవి, బోరే శ్రీనివాస్, సందీప్, శ్రీనాథ్, ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాణక్య డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు

**జమ్మికుంట ఏప్రిల్ 11 ప్రజాతీర్పు**



జమ్మికుంట చాణక్య డిగ్రీ & పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు 199 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యము కలిగించారని ఆయన చేసిన సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్ మాట్లాడుతూ మహాత్మారావు పూలే బడుగుల ఆశాజ్యోతి సామాజిక సంఘసంస్కరణల స్ఫూర్తి ప్రదాత మహిళ విద్య అభివృద్ధికి విశేష కృషిచేసి దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థలను నెలకొల్పి పేద ప్రజనికి విద్యను అందించిన గొప్ప సామాజిక స్పృహ ఉన్న గొప్ప దార్శనికతల వ్యక్తి అని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ బీసీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, 28వ వార్డ్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్, కళాశాల డైరెక్టర్ శివ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు నాగరాజు, పురుషోత్త మూర్తి,బీసీ సంఘాల నాయకులు కే కిరణ్, శ్రీకాంత్, దర్మల శంకర్, చందు, వరం గంటి సదానందం, బూరుగుపల్లి రామ్, మల్లికార్జున్, కైలాసకోటి సాగర్, శ్రీనివాస్, బి శ్రీకాంత్, బి. సారయ్య, కళాశాల ప్రిన్సిపల్ వి వంశీకృష్ణ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

**(వి,వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 11**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్ నగర్ కు చెందిన కొల్లూరి శంకర్ కుటుంబానికి శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు చేయూత నందించారు. ఈనెల 7న బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురిజాల గ్రామపంచాయతీ లంబడి తండా శివారులోని చెరువులో ఈతకు వెళ్లి శంకర్ కుమారుడు కొల్లూరి రాజేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.17,500 సమకూర్చారు. పూర్వ విద్యార్థుల ప్రతినిధులు దామెర విజయ్, ఒద్ది రాజేశం వసీమ్ లు నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.

# అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 11:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా, శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఇంచార్జి ఈవో అంజనారెడ్డి, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి

- మానవ హక్కుల కోసం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతి రావు పూలే.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**ఉప్పల్ డిపో, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**

మేడ్చల్ మల్కాజ్గిరి బోడుప్పల్ సర్కిల్ శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి సందర్భంగా స్థానిక ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయి ,జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ...జ్యోతిరావ్ గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. కుల విధానంలో పూలే బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని వ్యతిరే కించాడు. జ్ఞాన సంపదకు అందరికి అవకాశం ఇవ్వాలని భావించాడు.సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలె గట్టిగ నమ్మేవారు.1848 ఆగష్టు లో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సాహించాడు.ఈ యొక్క



పాఠశాలలో అన్ని కులాలతో పాటు అంటరానివారికి కూడా బోధించేవారు.స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను విమర్శించేవాడు.వితంతు పునర్వివాహాలకు పూలె మద్దతు పలికేవాడు.స్వయంగా వితంతువులకు వివాహాలు జరివించాడు. 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజాన్ని పూలె స్థాపించాడు. పూలెని స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, కృష్ణ, శ్రీహరి, సిద్ధు, చింటూ, గోపి ,అరవింద్ ,మహేష్, ఆకాష్, విక్రమ్, ప్రవీణ్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




## కొత్తపేట లో చలివేంద్రం ఏర్పాటు

**(ఎలుక భగవాన్, ప్రజాతీర్పు ఎండపల్లి ) ఏప్రిల్ 11 :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట బస్టాండ్ వద్ద జెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. వేసవిలో గ్రామ ప్రజలకు, ప్రయాణికులకు, కూలి పనులకు వెళ్లే వారికి బస్టాండ్ వద్ద దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో తోడ్పడుతుందని సర్పంచ్ మహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింహరాజు క్రాంతి, గ్రామ వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ బొమ్మరవేణి రాజేశం, దాసరి భూమయ్య, బడికెల అశోక్, నక్క యాదగిరి, పొన్నం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 11**

ఏప్రిల్ 11: కందికట్కూరు గ్రామం లోని బస్టాండ్ ఆవరణలో కందికట్కూర్ ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడపత్రిక , కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19 తేదీ న ఆదివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు శేషాద్రి గార్డెన్ దగ్గర గల బ్రిక్స్ ఫ్యాక్టరీ ప్రక్కన స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓగులాపూర్ గ్రామ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మారెడ్డి, గూడేపల్లి గ్రామ సర్పంచ్ గూడెల్లి స్వప్న భాస్కర్, కిష్టారావు పల్లె గ్రామ సర్పంచ్ జక్కుల మల్లవ్వ తిరుపతి, ఖండ జాగరణ సమితి సభ్యులు ఎలిగేటి వంశీ, బత్తిని ఆంజనేయులు, చల్ల సాగర్ రెడ్డి, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు తుమ్మనపల్లి వెంకటేశ్వర్లు రావు ,భూమల్ల అనిల్ కుమార్, గాదె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 11**

ఏప్రిల్ 11: పెద్ద లింగాపూర్ గ్రామం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం రాజి లేని పోరాటం చేసిన రారాజు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు మురికివాడల్లో మహిళలకు అక్షరాభ్యాసం చెప్పడం కోసం ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి ఆమె ద్వారా నిరుపేద మహిళలకు అక్షరాభ్యాసం చేయించిన మహనీయుడని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల త్యాగ ఫలితమే నేడు ఈ దేశంలో మహిళలు మరియు అణగారిన వర్గాలకు విద్య అందడం జరిగింది అన్నారు నేటి యువత మహాత్మా జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి సమాజ మార్పు కోసం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షుడు కీర్తి మల్లయ్య దీఖీ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ గారు ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్ వార్డు సభ్యులు బండారి రాని రవి ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మణ్ ఎల్లయ్య నారాయణ పరుశురాం రాజయ్య తిరుపతి కోనేటి రమేష్ భాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం

**సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**

రాజన్న సిరిసిల్ల వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన కడువ శ్రీబాబు యాదవ్ వారం రోజుల క్రితం ఆకస్మికంగా మృతిచెందడం ఎంతో బాధాకరం. ఆయనకు ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉండగా, వారి కుటుంబ పరిస్థితి ఎంతో దయనీయంగా మారింది. ఈ క్లిష్ట సమయంలో మానవతా దృక్పథంతో చేయూత మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి ముందుకు వచ్చి, కుటుంబానికి 50 కిలోల బియ్యం మరియు ?1000 నగదు సహాయం అందించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో కుంబాల సుధాకర్ రెడ్డి, దూస శ్రీనివాస్, లక్ష్మారెడ్డి పాల్గొని తమ సాను భూతిని వ్యక్తం చేశారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన టీఆర్ఎస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి 'రావుల'

### రావులకు కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన కవిత

**హుజురాబాద్, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**



హుజూరాబాద్ నియోజకవర్గం చెందిన టిఆర్ఎస్ రాష్ట్ర యువత విభాగం ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి శుక్రవారం నాడు హైదరాబాదులో తెలంగాణ జాగృతిలో చేరారు. జాగృతి అధ్యక్షురాలు కవిత రావుల రాజలింగారెడ్డికి కండువా వేసి జాగృతి లోకి ఆహ్వానించారు. రావుల రాజలింగారెడ్డి హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన నాయకుడు. హైదరాబాదులో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన లింగారెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ వెన్నంటి ఉంటూ తెలంగాణ భవన్లో సుదీర్ఘకాలం ఉంటూ కెసిఆర్ వెన్నంటే నడిచారు. పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన పదిమంది యువకులను తెలంగాణ భవన్ లో ఉంచుకొని ఉద్యమ వ్యాప్తికి భవన్ కేంద్రంగా పనిచేశారు. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన రాజలింగారెడ్డి కేసీఆర్ కుటుంబ సభ్యులకు సుపరిచితుడు. ఏళ్ల తరబడి కేసీఆర్ ఇంట్లో నిత్యం ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. స్వయంగా కెసిఆర్ లింగన్న అంటూ ఆప్యాయంగా పిలుస్తూ పార్టీ కార్యక్రమాలలో రాజ లింగారెడ్డిని బాగ స్వామిని చేశారు. తెలంగాణ జాగృతి కార్యక్రమాలను హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజల్లోకి తీసుకుపోవాలని ఈ సందర్భంగా కవిత రాజలింగారెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా రాజ లింగారెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో తెలంగాణ జాగృతి కార్యక్రమాలను పల్లె పల్లెకు తీసుకు వెళ్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం నింపుతానని అన్నారు. నియోజకవర్గం లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తామని లింగారెడ్డి అన్నారు. రా జలింగారెడ్డి జాగృతిలో చేరడం పట్ల నియోజకవర్గానికి చెందిన తెలంగాణ జాగృతి కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## టిఎన్ టియుసి కార్మిక బాట

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 11**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పరిధిలోని శాంతి ఖని, లాంగ్ వాల్ మైన్ ప్రాజెక్టును సందర్శించిన సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి,నాయ కులు, ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు టి మణి రాంసింగ్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి నాయకులు బాయి బాటలో భాగంగా శాంతి ఖని లాంగ్వా ల్ మైన్ ప్రాజెక్టును ఈరోజు మొదటి షిఫ్ట్ లో సందర్శించి కార్మికులతో గని మేనేజర్ ఏజెంట్ గార్లతో గని భవిష్యత్తు గురించి చర్చించడం జరిగింది. అపారమైన బొగ్గు నిల్వ లు ఉన్నప్పటికీ భూగర్భ పరిస్థితుల నేపథ్యంలో, వేల కోట్లు ఖర్చు చేసిన సీఎంఆర్, బోల్టర్ మైనర్ లాంటి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడా ఈ గనిలో పనిచేయక పోవటం, అధికారుల సర్వే అంచనాల లోపం కారణంగా, ఒక్క బొగ్గు పెళ్లా బయటికి రాని పరిస్థితి నెలకొంది, ఈ నెపాన్ని కార్మికుల పైన నెట్టివేసి కార్మికుల్ని నిందారోపణ చేసి అధికారుల లాలుచి తమ విఫల ప్రయత్నాల నుండి బయటపడడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ గని నడపటానికి సాంకేతికంగా మరో టనల్ బొదుగ తీసి అక్కడినుండి ఎస్ డి ఎల్ యంత్రాలను వినియోగించి మళ్లీ 10 ,15 సంవత్సరాలు నడిపే భవిష్యత్తు ఉన్నప్పటికీ, లేదా 43వ డీప్, కూడా ఎస్ డి ఎల్ పెట్టి నడిపించే అవకాశం ఉన్నప్పటికీ అపసోపాలు పడుతూ, ఆయా ఏరియాలో పనిచేసే కార్మికులకు కనీసం నీటి వసతి కూడా కల్పించకుండా కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేస్తూ కాలక్షేపం చేయడానికి తప్ప ఈ గని వల్ల సింగరేణి సంస్థకు ఒరిగింది ఏమీ లేదనేది ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న , పని చేయిస్తున్న అధికారులకు తెలిసినటువంటి సత్యమే ఇప్పటికే క్రమంగా మాన్ పవర్ తగ్గిస్తూ, బదిలీలు చేస్తూ, క్రమంగా కాంట్రాక్టీకరణ చేయటానికి యాజమాన్యం ప్రయత్నిస్తున్నది, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం ద్వారా యాంత్రికరణతో ఈ గనికి వైభవాన్ని తీసుకువచ్చే అవకాశాలు ఉన్నపటికీ యాజమాన్యానికి, ఈ గని అధికారులకు చిత్తశుద్ధి లోపించిందనేది జగమెరిగిన సత్యం సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా శాంతి గని పై ఖచ్చితమైన దృష్టి పెట్టి భూగర్భంలో ఉన్న వేలాది కోట్ల రూపాయల బొగ్గు నిలువలను వెలికి తీయడానికి తగు చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు కాలక్షేపానికి కాకుండా,గని బొగ్గు నిల్వలు బయటికి తీయడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, వినియోగించుకోవడానికి గని భవిష్యత్తును నిర్దేశించడానికి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. సీఎంఆర్, బోల్టర్ మైనర్, లాంటి అత్యాధునిక మిషనరీ తీసుకువచ్చి ఎటువంటి ఉపయోగం లేకుండానే వేలాది కోట్ల రూపాయలు, కార్మికుల కష్టార్జితాన్ని ఖర్చుచేసిన అధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి,మణి రామ్ సింగ్,ఎస్సీ ఎల్ యు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గద్దెల నారాయణ, ఎస్సీఎల్ యు ఉపాధ్యక్షులు శాంతిగని ఫిట్ కార్యదర్శి గడిపల్లి శంకర్,ఎస్ హరిబాబు,ఎస్ ఎస్ పాండే, గైని తిరుపతి,బి కుమార్,ఎం గోపాల్,బి సత్యనారాయణ, మేకల నర్సింగ్,కార్మిక నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

## ఎల్లారెడ్డిపేటలో ఎస్బిఐ మిషను ఎత్తుకెళ్లి దుండగులు

**సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో దొంగల హల్చల్ చేశారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు 50 గజాల దూరంలో ఎస్బిఐ ఎటిఎం మిషన్ తో సహా శనివారం అర్ధరాత్రి రెండు గంటలకు దొంగలు ఎత్తుకెళ్లారు. అందులో ఆరు లక్షల గ్రూప్ నగదు ఉన్నాయని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. సమాచార అందుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బీగేతే,డిఎస్పి నాగేంద్ర చారి, సిఐ వెంకటేష్ ఎస్ఐ రాహుల్ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని ఆదరణ సేకరిస్తున్న క్రమంలో అక్క పెళ్లి గ్రామ శివారులో కెనాల్ వద్ద ఏటీఎం కంప్యూటర్ను పడేసి పోయినట్లు మధ్యాహ్నం 12 గంటలకు గుర్తించారు. బండి లింగంపల్లి గ్రామస్తుడు హిటాచ్ లైన్ మేనేజర్ దడిగల రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఆరు బృందాలుగా విడిపోయి దొంగల కోసం సిసి పుటేజులు వెతుకుతూ గాలింపు చర్యలు మొదలుపెట్టారు. దొంగతనాన్ని పరిశీలించిన ఎస్పీ,డిఎస్పి ఎస్బిఐ మేనేజర్ ను పిలిపించి అర్ధరాత్రి రెండు గంటలకు దొంగతనం జరుగుతాయి ఇప్పటివరకు రారా మీరు, దొంగతనం జరిగేటప్పుడు మేనేజర్ కు వచ్చే అలారం పోలీసులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏటీఎం దొంగతనం పైన ఇంత నిర్లక్ష్యం ఎందుకని మేనేజర్ ని ప్రశ్నించారు. జిల్లాలోని ఎప్పుడు ఇలాంటి ఘటన జరగలేదని ఇదే మొట్టమొదటిసారి ఘటనని పోలీసులు ప్రజలు అంటున్నారు. అక్క పెళ్లి గ్రామ శివారులో పడేసిన కంప్యూటర్ పైన క్లూస్ టీం పోలీసులు వేలిముద్ర సేకరించారు. అతి త్వరలో దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్కు 50 గజాల దూరంలో ఏటీఎం మెషిన్ నే చోరీ జరగడం పట్ల మండల,జిల్లా ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే ఎల్లారెడ్డిపేట మండలంలో ఆరు ఎటిఎం మిషన్లు ఉండగా అందులో ఒక సిరిసిల్ల బ్యాంకుకు మాత్రమే సెక్యూరిటీ గార్డ్ ఉన్నారని, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం చేయడం వలన ఈరోజు ఈ దొంగతనం జరిగినట్లు మండల ప్రజలు చర్చిస్తున్నారు. శనివారం ఉదయాన్నే ఎస్బిఐ ఎటిఎం మిషన్ దొంగతనం జరగడంతో ఒక్కసారిగా జిల్లా బ్యాంక్ అధికారులు ఉలిక్కిపడ్డారు.

## ప్రెస్ క్లబ్ ఐజేయూ నూతన కార్యవర్గానికి వేములవాడ పోలీస్ శాఖ తరపున సత్కారం.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 11**

స్థానిక ప్రెస్ క్లబ్ ఐజేయూ నూతన కార్యవర్గాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం డి ఎస్ పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. . ఈ సందర్భంగా వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతను వారు సమర్థంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలు మరియు ప్రభుత్వ వ్యవస్థ మధ్య వారధిగా మీడియా పనిచేస్తూ నిజాయితీతో వార్తలను అందించడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. నూతన అధ్యక్షులు రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూ పోలీస్ శాఖ నుంచి లభించిన ఈ సత్కారం తమకు మరింత ప్రేరణనిచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీ యు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేశం నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం, పట్టణ సి ఐ వీరప్రసాద్, రూరల్ సి ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

- జ్యోతిబాపూలే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కండి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

**సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**



భారతదేశ తొలి సంఘసంస్కర్త ,సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, తేదీ 11 4 2026 శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు, జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ అనగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 200 సంవత్సరాల క్రితం అణగారిన వర్గాల కొరకు కుల వివక్షతకు, సమ సమాజం కొరకు, వర్ణ వివక్షతకు , సతి సహగమనం కు , మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని పర్శ హన్మాండ్లు అన్నారు, అనగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యనే ఒక మార్గమని, ఒక పరిష్కారమని భావించి అనేక పాఠశాలలు స్థాపించి విద్యాబోధన చేసి సామాజిక చైతన్యానికి ఆత్మగౌరవానికి పాల్పడ్డ గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని పర్శ హన్మాండ్లు అన్నారు, ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని అనగారిన వర్గాలు, బీసీలు తమ వాటా కొరకు ఉద్యమించాలని జనాభా ప్రతిపాదికన సామాజిక భాగస్వామ్యం కొరకు సామాజిక వాటా కొరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు, చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోట ఇవ్వాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ నాయకులు బచ్చు ప్రసాద్, శివంది దేవేందర్, శ్రీకాంత్, తిరుపతి, ప్రభాకర్, మల్లేశం, రాములు, చిందం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు, తత్వవేత్త, ఆధునిక యుగ వైతాళికుడు...

### మహాత్మా జ్యోతిరావు పూలే

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 11:**



భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "మహాత్మ జ్యోతిరావు పూలే 19 వ శతాబ్దపు గొప్ప భారతీయ .సంఘసంస్కర్త, విద్యావేత్త మరియు సామాజిక విప్లవకారుడని, కుల వివక్ష నిర్మూలన, స్త్రీ విద్య మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే పోరాడాడని, 1827 ఏప్రిల్ 11 న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక మాలి (పూల వ్యాపార )కుల కుటుంబంలో జన్మించాడని, పూణేలోని మిషన్ పాఠశాలలో చదువుకున్నాడని, అంటరానితనం, కుల వ్యవస్థ మరియు మహిళలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పూలే దంపతులు జీవితాంతం పోరాడారని, 1848లో పూణేలో నిమ్న కులాల బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారని, 1848 నుండి 1888 మధ్య తన భార్య సావిత్రిబాయి తో కలిసి మొత్తం 52 పాఠశాలలను స్థాపించారని, 1873లో కులవ్యవస్థ నిర్మూలన మరియు అణగారిన వర్గాల సాధికారత కోసం 'సత్యశోధక్ సమాజ్' (సత్యశోధకుల సమాజం )ను స్థాపించారని, గులాం గిరి ( బానిసత్వం) వంటి పుస్తకాల ద్వారా సమాజంలోని కుల వ్యవస్థ పై తీవ్ర విమర్శలు చేశారని, సామాజిక సంస్కరణలకు ఆయన చేసిన కృషికి గాను 1888లో ఆయనకు మహాత్మా (గొప్ప ఆత్మ) అనే బిరుదు లభించిందని, 1890 నవంబర్ 28న పూణేలు మరణించారని, జ్యోతిరావు పూలే భారత సమాజంలో ముఖ్యంగా అణగారిన వర్గాలలో చైతన్యాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని, పూలే దంపతులు మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని, పూలే నిమ్న కులాల ప్రజల హక్కుల కోసం, వితంతు పునర్వివాహాల కోసం, స్త్రీల విద్యాభివృద్ధి కోసం తన జీవితాంతం కృషి చేసిన గొప్ప మానవతావాది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, ఈడుగు లక్ష్మి, యదులపురం స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎండపల్లి లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**(ఎలుక భగవాన్, ప్రజా తీర్పు ఎండపల్లి) ఏప్రిల్ 11**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను బీసీ, ఎస్సీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సమాజ హితం కోసం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పోలోజు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి, విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు సీపెల్లి శంకరయ్య, నాయకులు మారం జలంధర్ రెడ్డి, వడ్కాపురం రవి, నస్పూరి మల్లేష్, మంతెన లక్ష్మణ్, దేవి రవీందర్, కందికట్ల రాజేశం, రెడ్డి మల్ల తిరుపతి, గౌరీ చిరంజీవి,దొనకొండ శంకర్, పాక రవీందర్, దూట శ్రీనివాస్, బెంబడి నరేష్, అరెల్లి మహేష్, కుమారస్వామి, శ్రీనివాస్, తిరుపతి, రాజన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయం బట్టబయలు

### పహాడీషరీఫ్ పోలీసులు చర్యలు

**(వైయాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 11**



మహే శ్వరం నియోజకవర్గం పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయం జరుగుతున్నట్లు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు. ఈ మేరకు క్రైమ్ నంబర్ 189/2026గా తెలంగాణ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 34(ఎ) కింద కేసు నమోదు చేయబడింది. సబ్ఇన్‌స్పెక్టర్ వి. లక్ష్మయ్య ఆధ్వర్యంలో పోలీస్ బృందం పహాడీషరీఫ్‌లోని అక్బర్ ఫంక్షన్ హాల్ ఎదుట ఉన్న సుభాష్ కిరాణా షాప్‌పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో కలివాల నరేష్ (50 సంవత్సరాలు) అనే వ్యక్తి అనుమతి లేకుండా అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. మధ్యవర్తుల సమక్షంలో నిర్వహించిన తనిఖీలలో క్రింది మద్యం సీజ్ చేయబడింది.

**గుడ్ ప్రెస్టీజ్ విస్కీ (180 మి.లీ) -- 12 బాటిళ్లు**
**ఆఫీసర్స్ చాయిస్ విస్కీ (90 మి.లీ) -- 20 బాటిళ్లు**
**ఐబి (90 మి.లీ) -- 15 బాటిళ్లు**
**మొత్తం: 47 బాటిళ్లు (సుమారు 7.2 లీటర్లు)**

దర్యాప్తులో భాగంగా నిందితుడు వైన్ షాపుల నుండి మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు వెల్లడైంది. నిందితుడిని అదుపులోకి తీసుకుని,సీజ్ చేసిన మద్యాన్ని పంచనామా నిర్వహించి భద్రపరిచారు. నమూనాలను రసాయన పరీక్షల కోసం పంపించారు. పహాడీషరీఫ్ పోలీసులు అక్రమ మద్యం విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్.



## ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు

**బోడుప్పల్, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**

మేడ్చల్ మల్కాజ్గిరి బోడుప్పల్ సర్కిల్ పరిధిలో బోడుప్పల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సామాజిక సంస్కర్తగా, విద్యా ప్రబోధకుడిగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాపోలు రాములు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు అబ్రహం లింకన్, ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా, ఫెడరేషన్ కుటుంబ సభ్యులు కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి అండగా ఉంటా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 11**



మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నగరం గ్రామంలో.. బూర్గుల పెంటమ్మ అనారోగ్య కారణాలవల్ల అకాల మరణం జరిగింది 8వ వార్డు సభ్యులు రానమ్మ యేసురత్నం కుమారుడు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్, వెంటనే స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే ఎలాంటి సమస్య ఉన్న నేను ఉన్నాను అంటూ కుటుంబ సభ్యులకు భరోసా అనే ఇవ్వడం జరిగింది గ్రామంలో ఎవరికీ ఎలాంటి సమస్యలు వచ్చినా.. నా దృష్టికి వచ్చినట్లయితే వెంటనే వారి కుటుంబాలకు నా వంతు సహకారం అందజేస్తానని.. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు

## నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు

**చిగురుమామిడి, ఏప్రిల్11 (ప్రజాతీర్పు)**



చిగురు మామిడి మండలం ఉల్లంపల్లి నుండి సుందరగిరి వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని ఎన్నో ఏళ్లుగా ఆయా గ్రామాల ప్రజలు అ ది, కా ం ల క ం ప్రభుత్వాలకు తెలియపరచి ఎన్నో దఖాస్తులు ఇచ్చారు. ఫలితంగా బిటి రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉల్లంపల్లి గ్రామ ప్రజలు వివిధ ప్రాంతాలు పట్టణాలకు కూలి పనులు, వివిధ అవసరాలకు సుందరగిరి స్టేజి ప్రధాన కేంద్రంగా నిత్యం వెళు తుంటారు వస్తుంటారు. మట్టి రోడ్డుపై ఉల్లంపల్లి వెళ్లాలంటే అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. కొన్ని సార్లు రాత్రులు ప్రయాణం చేస్తున్నపుడు ఎలుగుబంట్లు దాడులు చేసిన ఘటనలు కూడా ఎదురయ్యాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయంలో 22-2023వ సంవత్సరంలో ఉల్లంపల్లి నుండి సుందరగిరి వరకు బిటి రోడ్డును నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం-పంచాయతీ రాజ్ శాఖ సిఆర్ఆర్ నిధులు 225.00 లక్షల రూపాయలు మంజూరు కాగా అప్పటి హుస్నాబాద్ ఎంఎల్ఎ వొడితల సతీష్ కుమార్ పనులకు 2023 ఆగస్టు 26వ తారీఖున శంకుస్థాపన చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు,స్థానిక ఎన్నికల నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులకు కాస్త ఆలస్యం అయినప్పటికీ సంబంధింత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. కాగా రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతతో లోపాలు మాత్రం కనబడుతున్నాయని ఉల్లంపల్లి గ్రామ ప్రజల నోట ఆరోపణలు వినబడుతున్నాయి. బిటి రోడ్డు నిర్మాణ పనులను పూర్తిగా నిర్లక్ష్యంతో చేస్తున్నారని స్పష్టంగా కనిపిస్తోంది. బిటి రోడ్డు నిర్మాణనానికి వాడే కంకరను సరైన మోతాదులో ఉపయోగించకుండా కంకర వేశామా లేదా? అన్నట్లు పనులను చేస్తున్నారని. అక్కడక్కడకంకరకు బదులు ఎక్కువ ఎర్ర మట్టి మొరం పోసి పనులను చేస్తున్నారని ప్రజల నోట గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా అయితే భవిష్యత్ లో రోడ్డు వేసిన తక్కువ కాలంలోనే కుంగిపోవడం గుంతలు పడడం కాయంగానే కనిపిస్తుంది. సరైన పద్ధతిలో రోడ్డు తొక్కించకుండా తారు వేస్తున్నారు. ఈ క్రమం లోనే శనివారం తారు వేసే క్రమంలో తారు వేడిచేసే యంత్ర వాహనం ఉల్లంపల్లి పాఠశాల చౌరస్తాకు సమీపాన కంకరతో తొక్కించిన రోడ్డు కుంగిపోవడంతో గ్రామస్తులు ప్రయాణికులు వాహనదారులు రోడ్డు ఇప్పుడే కుంగిపోతుందని సందేహం వ్యక్తం చేస్తున్నారు.



## సమాజం కోసం = స్వార్థం వీడండి చిక్కిరి శ్రీకాంత్

### (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్:

**(వైయాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 11**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... భారతదేశంలో సామాజిక మార్పు దిశగా మహోన్నత పోరాటానికి నాంది పలికిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, అణచివేతలపై గళమెత్తి, సమాన హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడిగా పూలే చిరస్మరణీయులు. పూలే విద్యనే సమాజ అభివృద్ధికి మూలమని నమ్మి, వెనుకబడిన వర్గాలు, మహిళలకు విద్య అందించేందుకు విప్లవాత్మక చర్యలు చేపట్టారు. 1848లో పుణేలో తన సహచరి సావిత్రిబాయి పూలేతో కలిసి దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఆ కాలంలో మహిళా విద్యపై ఉన్న అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొంటూ, సమాజంలో కొత్త దారిని చూపించారు. అంతేకాకుండా, కుల వివక్షను నిర్మూలించేందుకు "సత్యశోధక సమాజ్"ను స్థాపించి, సమానత్వం, న్యాయం కోసం పోరాడారు. రైతుల సమస్యలు, దళితుల హక్కులు వంటి అనేక అంశాలపై తన ఆలోచనలు, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. నేటి సమాజంలో కూడా పూలే ఆలోచనలు అత్యంత ప్రాసంగికంగా నిలుస్తున్నాయి. సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత, మానవ విలువలు వంటి అంశాలను ఆచరణలో పెట్టడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. యువత పూలే ఆశయాలను అనుసరించి ముందుకు సాగితే సమాజం మరింత సమానత్వంతో అభివృద్ధి చెందుతుంది. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణానికి కట్టుబడదాం. అంటూ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు.

# చదువుతోనే సమానత్వం...

### హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి.

**చిగురుమామిడి, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**



మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతిని శనివారం ఉల్లంపల్లిలో సర్పంచ్ అలువాల శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న అన్ని అసమానతలు దూరం చేయడంలో మహనీయుల కృషి ఎనలేనిదన్నారు. దేశంలో కుల వివక్ష పోవడానికి ప్రజలందరు చదువుకుని సమానత్వంతో ముందుకు రావాలన్నారు. మహనీయులు నడిపిన దారిలో అందరూ నడిచి వారి ఆశయాలు సాధించాలన్నారు. మహనీయులను స్మరించుకోవడం దేశ ప్రజలుగా మనకు మహా భాగ్యమని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు,వివిధ శాఖల అధికారులు అన్నారు. భారత దేశ చరిత్ర చూసుకున్నట్లయితే ప్రాచీన యుగం నవీన యుగం ఆధునిక యుగంగా చరిత్ర ఆధారాలతో తెలుస్తుందన్నారు. భారత దేశ నవీన కాలంలో పీడిత ప్రజల పట్ల సాంఘిక అస్పృశ్యత,దురాచారాలు అరికట్టే విధంగా పోరాటం చేసిన సామాజిక ఉద్యమ కారుడు జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. సామాజిక చైతన్యానికి నిదర్శనం పూలే అని,సమాజంలో జరుగుతున్న కుల అస్పృశ్యత వాస్తవిక వాదాన్ని తెలియజేసిన మహనీయులను సమాజం దూరం చేసుకుంటుందని అన్నారు. ఈ సమాజంలో ప్రజలు మహనీయులు చూపిన వాస్తవిక వాదాన్ని తెలుసుకోవాలన్నారు. దేశంలో ప్రజలకు సమానత్వ కావాలని,సమాజంలో కొనసాగుతున్న కులతత్వం,అస్పృశ్యత రూపుమాపాలని పోరాటం చేసిన సామాజికవేత్త మహాత్మా జ్యోతి రావు పూలే అన్నారు. సాటి మనిషి పట్ల మరోవ్యక్తి ఎలాంటి స్వార్థం లేకుండా చూస్తుందో అప్పుడే మహనీయులు కోరుకున్న నవ సమాజ నిర్మాణం ఏర్పాటవుతుందన్నారు. చదువుని సృష్టించే సంపద ఉల్లంపల్లి గ్రామంలో పూలే దంపతులు,బాబాసాహెబ్ విగ్రహాలను చూస్తే రావాలని విగ్రహాల దాత సుదగోని సుదర్శన్ అన్నారు. అందుకే గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,తహశీల్దార్ ఎం రమేష్,ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మార్క రాజు,బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మౌనిక,లంబాడీపల్లె సర్పంచ్ సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి,జిపిఓ,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకుర్ రవీందర్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకుడు సాంబారీ కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ ఉల్లంపల్లి అధ్యక్షుడు శివ,సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్,వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 11( ప్రజా తీర్పు ):**

పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు



ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతి నిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 11**

భారతదేశ సామాజిక విప్లవ పితామహుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, సీనియర్ నాయకులు నక్క సతీష్ ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సేవలను కొనియాడారు. ? ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ?అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను అందించడం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన గొప్ప మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని, హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## వార్డులో ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందిస్తాం

### 19వార్డ్ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ

**సూర్యాపేట ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సారథ్యంలో 19వ వార్డులో మిషన్ భగీరథ సమస్యలకు పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చిన వార్డ్ కౌన్సిలర్ కృష్ణ ఆ హామీని నిలబెట్టుకుంటూ, ఇంటింటికి శుద్ధి చేసిన తాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందుతున్నదా లేదా అన్నది స్వయంగా పరిశీలిస్తూ, పైపులైన్ వ్యవస్థను ఇంటింటికీ తనిఖీ చేశారు. ఎక్కడ ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. లీకేజీలు, పంపుల ద్వారా నీరు వృథా అవుతున్న సమస్యలను నివారించేందుకు సంబంధిత సిబ్బందికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా అదే రోజు 19వ వార్డులో నివసిస్తున్న మల్లెబోయిన నరసమ్మ (నాగయ్య భార్య) ఆరోగ్య పరిస్థితిని కూడా పరిశీలించారు. ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న కౌన్సిలర్ కృష్ణ సేవలను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కోటి జక్కుల వేణు నాయకులు మీరపాషా నాగులమీరా రఫీ చిలకరాజు సైదులు వార్డ్ ప్రజలు పాలుగోన్నారు.



## సామాజిక సంస్కరణలకు పూలే సేవలు గుర్తింపు..

### దండి లక్ష్మి ... హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్

**హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిబాపూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావులని తెలిపారు. దళితులు, మహిళలు మరియు వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. సమానత్వం, విద్యా హక్కు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా పూలే నిలిచారని కొనియాడారు. ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు ఆకుల రజిత, చెన్నబోయిన అనూష, బూరుగు లత, బొలిశెట్టి రాజు, భూక్య సంపత్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్,వాల సుప్రజ,బత్తుల స్వరూప, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పలువురు ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 15 వ వార్డులో చెత్త విభజనపై అవగాహన

**హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని 15వ వార్డులో చెత్త విభజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక వాహనాలకు అందించాలని సూచించారు. చెత్త వేరు చేసే బాధ్యత ప్రతి ఇంటిదేనని స్పష్టం చేశారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో, డ్రైనేజీల్లో చెత్త వేయకూడదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని చెప్పారు. ప్లాస్టిక్‌కు బదులుగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకులను వినియోగించాలని సూచించారు. నిల్వ నీటిని తొలగించడం, సెప్టిక్ ట్యాంకులను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శుభ్రపరచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. హుస్నాబాద్‌ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ ఆకుల రజిత, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, వార్డ్ ఇన్‌చార్జ్ అధికారులు రాజమౌళి, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే ఆశయాలు, కార్యాచరణ తరతరాలకు స్ఫూర్తిదాయకం

### బిజెపి పార్లమెంట్ కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 11**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయాలు, కార్యచరణ తరతరాలకు స్ఫూర్తిదాయకమని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ , కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ అన్నారు. శనివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ, మహిళల విద్య, దళిత, బడుగు వర్గాల హక్కులకు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. సామాజిక ఉద్యమాలు నడిపి నిస్వార్థంగా సామాజిక వికాసానికి విలువలు నేర్పుతూ మార్గదర్శిగా నిలిచారన్నారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు.



## హుజూర్‌నగర్ డివిజన్ ఆఫీస్ సబార్డినేట్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**

హుజూర్‌నగర్ డివిజన్ ఆఫీస్ సబార్డినేట్ ( ఆర్డీఓ, ఆర్.అండ్.బి,సబ్ రిజిస్ట్రార్,ట్రెజరరీ,హాస్టల్ వెల్ఫేర్, వెటర్నరీ )నూతన కమిటీని శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరపంగు కాశయ్య, ఉపాధ్యక్షులుగా యర్రగొర్ల నర్సింహ,కార్యదర్శిగా ఎస్కే జానిమియా,కోశాధికారిగా గుండు సైదులు,ఉప కోశాధికారిగా షేక్ నాగుల్ మిరా,సలహాదారుగా రాంబాయమ్మ, కమిటి సభ్యులుగా వెంకటేశ్వర్లు, జ్యోతి,నాగులు,బాలసైదులు,మల్లయ్య ,మదార్ సాబ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆఫీసు సబార్డినేట్ సంఘం జిల్లా అధ్యక్షులు జానకి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పడిసిని పుల్లయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.




## యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 11 (ప్రజా తీర్పు):**

యువతను మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ సునీతా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ డా:శివదయాలతో కలిసి మత్తుపదార్థాల చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. మత్తుపదార్థల చికిత్స కేంద్రం పని విధానాన్ని, ల్యాబ్ లను, కౌన్సిలింగ్ ప్రదేశాన్ని, చికిత్స విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపర్డెంట్ ఛాంబర్ లో వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని, చెడు వ్యసనాలు అలవాటు పడిన వారిని తక్షణమే చికిత్స అందించి, సాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దాలని వైద్యులకు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు బానిసైతే జీవితాలు చీకటి మార్గం వైపు పయనిస్తాయని, అలాంటి చెడు దారిని ఎన్నుకోకుండా యువత సన్మార్గం వైపు ప్రయాణించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రం, షీల్డ్ ను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ మహేష్ వైద్యాధికారులు , వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా నుంచి కోటీశ్వరుడిగా... సూరిపల్లి మంచం బాబా జీవితం ఎలా మారింది?

వార్తలు రాస్తున్న విలేకరులపైనే మళ్లీ ప్రెస్ మీట్ పెట్టిస్తా అంటూ బ్లాక్మెయిల్ చేస్తున్న బాబాపై చర్యలు చేపట్టాలి. పోలీసులు, జన విజ్ఞాన సమితి లాంటి స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి బాబాలపై ముందస్తు చర్యలు చేపట్టకపోతే సమాజానికే ప్రమాదం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 11 (ప్రజాతీర్పు)**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరి పెల్లి గ్రామ పరిధిలోని ఇంద్య తండ (గుడి తండా) గ్రామంలో గుడుంబా కాచి నెక్కొండ రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కి వరంగల్ రైల్వే స్టేషన్లో గుడుంబా అమ్ముకునే మంచం బాబా అలియాస్ గూగులోత్ లక్ష్మణ్ నాయక్ ఈరోజు వందల ఎకరాలకు ఆసామి రెండు మూడు గుళ్లకు యజమాని హై కోటీశ్వరుడు ఎలా అయ్యాడని ప్రజలేవిస్తూ పోతున్నారు. కొంతకాలం నక్సలైట్ గా పనిచేసి లొంగిపోయి వ్యవసాయం చేసుకుంటున్నా క్రమంలో తన కుమారుడు మరణించాడు మరణించిన కొన్ని రోజులకు తన కుమారుడు వేణుగోపాలస్వామి అవతారమై తనపై పూని, జరిగేది జరగబోయేది చెప్తానని స్వామి అవతారం ఎత్తి ఒక చింత చెట్టు కింద మొదలెట్టిన ప్రస్థానం ఈరోజు గుళ్ళు గట్టి వందల ఎకరాలు సంపాదించే స్థాయికి ఎదిగాడంటే ఎంత మంది అమాయకుల రక్తాన్ని డబ్బులుగా పీల్చి పిప్పి చేశాడో!.. ఇట్టే అర్థమవుతుంది. పేద,మధ్యతరగతి ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మంత్రాలు తంత్రాలు అని చెప్పి ప్రజలను పీడిస్తున్న ఇలాంటి బాబాలపై ఇటు పోలీసులు అటు జన విజ్ఞాన సమితి సభ్యులు, పోలీస్ కళాబృందాలు కలిసి మూఢనమ్మకాలపై ప్రజలను విముక్తి అయ్యేలా ప్రచారం చేపట్టాలని ఇలాంటి దొంగ బాబాలపై చర్యలు చేపట్టి ముందు ముందు ఇలాంటి దొంగ బాబాలు పుట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ బాబా చేస్తున్న అక్రమాలపై ఒక్కొక్కటిగా రాస్తున్న విలేకరులపైనె మరికొందరి విలేకరులను పిలిచి ప్రెస్ మీట్ పెట్టి మీ అంతు చూస్తా అంటూ బ్లాక్మెయిల్ చేస్తూ ఉన్నాడు. ఈ బాబా ఎలాంటి తప్పులు చేయకుండా నీతిగా



నిజాయితీగా బతుకుతుంటే ఎవరో విలేకరులు పోయి బ్లాక్మెయిల్ ఎందుకు చేస్తారు? చేస్తే భయపడాల్సిన అవసరం ఏముంది?.. ఈ బాబా పై గతంలో దొంగ స్వామిగా, 420 స్వామి, బ్లాక్మెయిల్, లాంటి వివిధ కేసులు ఎందుకు ఉన్నాయి. చెన్నారావుపేట మండల పోలీస్ స్టేషన్లో కేసు ఫైలై నర్సంపేట సబ్ జైల్లో నెల రోజులకు పైగా ఖైదీగా ఉన్నాడని అయినవోలు మండల పోలీస్ స్టేషన్లో 420, బ్లాక్మెయిల్ లాంటి కేసులు ఉన్నట్లు మరియు వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో కూడా వివిధ కేసులు ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఇలాంటి అన్యాయాలు అక్రమాలు పాల్పడుతూ ప్రశ్నించిన వారి గొంతును ఆపాలని అరాచకాలు సృష్టించడానికి ప్రయత్నాలు చేయడం ఈ బాబాకు పరిపాటే. గత పది సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతూ ఎంపీటీసీగా నిలబడి ఓడిపోవడం కూడా జరిగింది. అప్పుడు అధికార పార్టీ అని పార్టీని అడ్డుపెట్టుకొని అరాచకాలు సృష్టించాడు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మళ్లీ అధికార పార్టీ నాయకుల తో కుమ్మక్కై అరాచకాలు సృష్టించాలనుకుంటున్నారు. కానీ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎవరు తన పప్పులు ఉడకవని తాను చేసేది తప్పని దూరం ఉంటున్నట్లు ప్రచారం సాగుతుంది. ఏది ఏమైనా పార్టీలను అడ్డుపెట్టుకొని ఆయా సమస్యలను అడ్డుపెట్టుకొని అక్రమంగా సంపాదిస్తున్న ఇలాంటి బాబాల అరాచకాలను ఆపకపోతే మరికొందరు బాబాలు పుట్టుకస్తారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు స్పందించి వెంటనే ఈ బాబాపై విచారణ చేసి పత్రికల్లో వచ్చిన వార్తలను సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

**చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి వివరణ.**

సూరి పెల్లి మంచం బాబా కు సంబంధించి అక్రమాలు జరుగుతున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను చూడడం జరిగింది. పూర్తి విచారణ చేసి చర్యలు చేపడతామన్నారు.

